


షణ్ముఖ


RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2  సంచిక : 41  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 2 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 41 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 1 january 2025 PAGES : 8 PRICE : 5/-

## అమరావతి నిర్మాణం పూర్తయితే

# సినిమాలన్నీ ఏపీలోనే!

### "అమరావతికి చిక్కుముడులు వేశాడు జగన్..

### నేను వాటిని విప్పుదీసి ట్రాక్‌లో పెట్టాను

పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం"

- సినిమా ఇండస్ట్రీపై చంద్రబాబు హాట్ కామెంట్స్
- మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన చంద్రబాబు
- ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్
- అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వ్యాఖ్యలు
- ప్రస్తుతం హైదరాబాద్ సినిమాలకు హబ్ గా ఉందని వెల్లడి
- తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా
- ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సెలింగ్ చేస్తున్నానని వెల్లడి
- సమాజానికి హానికరమైన వారిని ఉపేక్షించబోమని స్పష్టీకరణ

**అమరావతి**

2024 చాలా హిస్టారికల్ ఇయర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. తాము అధికారంలోకి రాకముందు ప్రజలకు బాగా ఇబ్బంది కలిగిందని.. దీంతో జనం నచ్చిన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆరు నెలల్లో జనానికి ఒక హోప్ వచ్చిందన్నారు. తనకు నాలుగవ సారి సీఎం అయ్యాక కొత్త అనుభవం ఎదురైందన్నారు. ఎందుకంటే లోతుకు వెళ్ళే కొద్దీ ఇంకా లోతు తెలుస్తుందని తెలిపారు. అధికారులు అందరికీ చాలా వింత అనుభవాలు కలిగాయన్నారు. చాలామందిని లోతుగా ముంచేశారని విమర్శించారు. వ్యవస్థల విధ్వంసం జరిగాయన్నారు. ఫైనాన్స్ కమిషన్ డబ్బులు అన్ని డ్రా చేశారన్నారు. "అమరావతికి - మిగతా3లో



## రైతుల సంక్షేమం కోసమే..

- రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం
- ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం
- దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంపు

## మంత్రులపై అసహనం

- కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు
- ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది
- వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. - మిగతా3లో



### నూతన ఏడాది

## సీఎం చంద్రబాబు తొలి సంతకం

- రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల
- సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలపై చంద్రబాబు తొలిసంతకం
- రూ. 24 కోట్ల నిధుల విడుదలకు సీఎం ఆమోదం
- 1,600 మంది పేదలకు చేకూరనున్న లబ్ధి

**అమరావతి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2025 సంవత్సరంలో తొలి సంతకం చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధిలోని నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్ పై ఆయన సంతకం చేశారు. రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు - మిగతా3లో



### భద్రత బలగాలకు

## తప్పిన ముప్పు

- 57 మంది మావోయిస్టు అగ్రనేతలు మృతి
- దేశంలో మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు
- ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, భద్రతా దళాలు సంయుక్తంగా కూంబింగ్
- 2024లో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య 121 ఎన్‌కౌంటర్లు

# అమరావతి నిర్మాణ పనులకు టెండర్లు

- పనులు వేగం పెంచడమే లక్ష్యంగా సీఆర్‌డీఏ ముందుకు..
- రాజధాని ప్రాంతంలో పలు నిర్మాణాలకుగాను రూ. 2, 300 కోట్లకు బుధవారం టెండర్ల పిలిచింది
- సీఆర్‌డీఏ ద్వారా రూ. 1470 కోట్లు, ఏడీసీ ద్వారా రూ. 852 కోట్లు టెండర్లను పలిచాయి.
- బ్యాలెన్స్ ఫ్లడ్ మిటికేషన్ నిర్మాణ పనులకు సైతం టెండర్లను పిలిచాయి.

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగం పెంచడమే లక్ష్యంగా సీఆర్‌డీఏ ముందుకు వెళుతుంది. అందులోభాగంగా అమరావతిలో పలు నిర్మాణ పనులకు ఏపీ సీఆర్‌డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీ) టెండర్ల పిలిచింది. రాజధాని ప్రాంతంలో పలు నిర్మాణాలకుగాను రూ. 2, 300 కోట్లకు బుధవారం టెండర్ల పిలిచింది. సీఆర్‌డీఏ ద్వారా రూ. 1470 కోట్లు, ఏడీసీ ద్వారా రూ. 852 కోట్లు టెండర్లను పలిచాయి. ఈ నిధులతో.. పలు జోన్లలో రహదారులు, మంచినీటి సరఫరా, పవర్ తదితర ట్రంక్ ఇన్ ఫ్రా పనుల చేపట్టనున్నారు. అలాగే మరికొన్ని జోన్లలో నీరుకొండ రిజర్వాయర్‌కు సంబంధించి.. బ్యాలెన్స్ ఫ్లడ్ మిటికేషన్ - మిగతా3లో



# అమరావతి నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఏపీలోనే!

-మొదటిపేజీ తరువాయి

చిక్కుముడులు వేశాడు జగన్.. నేను వాటిని విప్పదీసి ట్రాక్‌లో పెట్టాను. పోలవరాన్ని కూడా ట్రాక్‌లోకి తీసుకువచ్చాను. ఇపుడిప్పుడే ట్రాక్‌లో పెడుతున్నాను. అమరావతికి డబ్బులు తీసుకువచ్చాను. పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం” అని ముఖ్యమంత్రి అన్నారు.

**సినిమాలపై...**

అలాగే ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులపై, సినిమాలపై మీడియా ప్రతినిధులు పలు ప్రశ్నలు అడుగగా సీఎం ఈ విధంగా సమాధానం ఇచ్చారు. సినిమాలకు సంబంధించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు హైదరాబాద్ ఇప్పుడు హబ్‌గా మారిందని.. ఇప్పుడు ఓవర్సీస్ మార్కెట్ సినిమాకు బాగా పెరిగిందన్నారు. ఇప్పుడు దేని మీద ఫోకస్ చేయాలో దాని మీద చేయాలని.. మనకు ఇప్పుడు సినిమా గురించి అంత అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కొంతకాలంగా సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఇక ఏపీలోనే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు

**షెల్టర్ కోసమే వారి రాక..**

ఏ రాష్ట్రంలో కూడా 6 నెలల్లో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదన్నారు. జగన్ సీపీఎస్ అమలు చేయలేదని, తనకు తెలియక హామీ ఇచ్చాను అని చెప్పారని విమర్శించారు. మద్య నిషేధం వంటి పలు హామీలు అమలు చేయలేదన్నారు. మొదటిసారి ఏపీ చీఫ్ సెక్రటరీగా బీసీకి ఇచ్చానన్నారు. “మా పార్టీ ప్రెసిడెంట్ బీసీ, కేంద్ర మంత్రి బీసీ ... నేను మాత్రమే ఇచ్చాను. సోషల్ రీ ఇంజనీరింగ్ నేను చేస్తున్నాను. చీఫ్ సెక్రటరీకి కాలిబర్, బీసీ రెండు విజయానందకు అర్హతలు. వైసీపీలో ఉన్నవారు షెల్టర్ తీసుకోవడానికి ఈ మూడు పార్టీల్లోకి వస్తున్నారు. దీనిపై మూడు పార్టీలలో చర్చ జరుగుతుంది. సంకీర్ణం ఉన్నప్పుడు ఇటువంటివి జరుగుతుంటాయి. అన్ని విషయాలు మాట్లాడుకుంటాం” అని తెలిపారు. పార్టీ సభ్యత్వం 94 లక్షలకు చేరిందని.. టీడీపీ కేడర్‌లో హోప్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. వాళ్ళ హోప్స్‌కు రీచ్ కావాలన్నారు. “గతంలో టీడీపీ నేతలను హతమార్చారు.. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలా వరకు సర్దుబాటు చేస్తున్నాను. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము... అందరి అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది... అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను... అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను” అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**శుభాకాంక్షల వెల్లువ**

మరోవైపు నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును పలు శాఖల అధిపతులు, అనేక మంది అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ సీఎంను సీఎస్, డీజీపీ, ఇతర అధికారులు కలిసి న్యూఇయర్ విషెస్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబును చూసేందుకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.

**సీఎంకు ఎన్జీవో, జేఏసీ నేతల వినతలు..**

అలాగే సీఎంను ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, నూతన ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్, జేఏసీ సెక్రటరీ జనరల్ యూటీఎఫ్ కార్యదర్శి ప్రసాద్, ఎన్జీవో నేతలు కలిశారు. ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నాయకులు. అనంతరం పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్‌లు పెండింగ్ బకాయిలు, పీఆర్సీ కమిటీ నియామకం, 62 సంవత్సరాల పదవి విరమణ పెంపు, ఎమ్‌పీహెచ్‌ఏ తొలగింపు తదితర అంశాలపై ముఖ్యమంత్రికి వివరించి ఎన్జీవో, జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

**తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా**

ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సెలింగ్ చేస్తున్నానని తెలిపారు. తప్పుడు పనులు చేయొద్దని ఎమ్మెల్యేలను పదే పదే హెచ్చరిస్తున్నా అని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణుల అభిప్రాయాలకు, తన ఆలోచనలకు తేడా ఉంటోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, సమాజానికి హానికరమైన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అన్నారు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్టే ఇప్పుడు కూడా పనిచేస్తానని తెలిపారు. 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం అని అభివర్ణించారు. గత ఐదేళ్లు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, మీడియా కూడా ఇబ్బందులు పడిందని... ఆ ఇబ్బందుల నుంచి ఇప్పుడు విముక్తి కలిగిందని చెప్పారు. గత 6 నెలలుగా అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని అన్నారు. అధికారులను కూడా గత ఐదేళ్లు బురదలోకి నెట్టారని, కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని చంద్రబాబు వెల్లడించారు. అమరావతి గురించి మాట్లాడుతూ, ఏపీ రాజధానిగా అమరావతికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రులపై అసహనం

-మొదటిపేజీ తరువాయి

ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు నేతలకు డౌటు సామాజికవర్గానికి చెందిన... మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది. రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. కడప జిల్లాలో ఇంత మంది ఉన్న నేతలున్నా తొలిసారి గెలిచిన వారికి ఇచ్చిన ప్రయారిటీ సీనియర్ నేతలకు ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారు. దీంతో పాటు పనితీరు కూడా సరిగా లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. కేవలం రాయచోటి లో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారన్నఏకైక కారణంతోనే ఆయనకు మంత్రి పదవి లభించిందన్నది వాస్తవమని ఆ ప్రాంతనేతలే అంటున్నారు. పవన్‌కి షేక్ హ్యాండిచ్చిన బొత్స? వైసీపీకి కూడా హ్యాండ్ ఇస్తున్నారంటూ జోరుగా ప్రచారం సాగింది. జనసేనలోకి మరికొన్ని రోజుల్లోనే బొత్స జంప్ అవుతున్నారు? అందుకే కనపడగానే కనిసిపోయారంటూ ప్రచారం పీక్స్‌కి చేరింది. ఈ మధ్య మంత్రి పార్థసారథి, మాజీ మంత్రి జోగి రమేష్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం ఏపీలో రచ్చ లేపింది. ఇద్దరూ కలిసి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడంపై ఇటు వైసీపీ?అటు కూటమి ప్రభుత్వంలోనూ పెద్ద చర్చకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ఎలా పాల్గొంటారంటూ ప్రభుత్వ పెద్దలు పార్థసారథిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే? ఇటు వైసీపీ నుంచి జంప్ అవుతున్నారన్న ప్రచారంపై జోగి రమేష్‌ను అధిష్టానం అడిగినట్లు తెలుస్తోంది. ఇక పై రెండు ఇష్యూస్ సోషల్ మీడియా ప్రచారమైతే? జోగి-పార్థసారథి ఎపిసోడ్‌పై నేతలే విమర్శలు గుప్పిస్తూ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే జోగి రమేష్ కార్యక్రమానికి వచ్చేంతవరకు తనకు తెలియదని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన్ను చూసి షాక్ అయ్యానంటూ టీడీపీ అధిష్టానానికి పార్థసారథి క్లారిటీ ఇచ్చారు. మొత్తంగా? అధికార, విపక్ష నేతలు పొరపాటున కలిసినా? మర్యాదపూర్వకంగా చేయి కలిపినా నెగిటివ్ ప్రచారం ఓరేంజ్‌లో నడుస్తోంది పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారన్న ప్రచారం లాంటిదే ఇప్పుడు జరిగింది. నేను పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉన్నానో కార్యకర్తలకు తెలుసు. నా కొడుకు ఆరోగ్యం బోగోలేదని హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నాను. దాదాపు నెల 15 రోజులు ఆసుపత్రి పనుల్లో బిజీగా ఉన్నాను. కానీ ప్రతిదీ భూతద్దంలో పెట్టి చూడటం సరికాదు అని హితవు పలికారు. తాజాగా విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా వివాదానికి కేంద్రంగా మారారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు పాదాభివందనం చేశారన్నది ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారింది. కొండపల్లి శ్రీనివాస్ పై సొంత సోషల్ మీడియాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ తాను బొత్సకు పాదాభివందనం చేయలేదని కొండపల్లి శ్రీనివాస్ చెబుతున్నారు. అదేసమయంలో ఇటీవల మంత్రి పార్థసారథి మాజీ మంత్రి జోగి రమేష్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన కూడా పార్టీని ఇబ్బందులకు గురిచేసింది. అయితే ఆయన తెలియకుండా పోయారన్న వివరణ ఇచ్చుకున్నారు. ఇలా తొలి మంత్రివర్గంలోనే చంద్రబాబుకు గతంలోఎన్నడూ లేనివిధంగా తొలిసారి ఇబ్బందులుగా తయారయ్యారు.

# తమ్మినేని ఫ్యాన్ వదిలి... గ్లాసు పట్టుకుంటారా..

**శ్రీకాకుళం :** సిక్కోలు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో తమ్మినేని టచ్‌లోకి వెళ్లారం జరిగింది. అందుకే ఆయన గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారని వైసీపీ (శ్రేణులు భావించాయి. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాం ఇంటికి శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. అసలే ఒక్కో కీలక నేత పార్టీని వీడుతుండటం అధినేత జగన్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ మార్పు అనంతరం తమ్మినేని సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లారని.. పార్టీ మీద అలిగారని జిల్లాలో ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉన్నారని.. త్వరలో ఆయన పార్టీ సైతం మారతారని ఊహాగానాలు ప్రచారం అవుతున్న క్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ భేటీ జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. తమ్మినేని ఇంటికి బొత్స సత్యనారాయణ వస్తున్నారని తెలియడంతో ఆముదాలవలస ప్రస్తుత ఇంఛార్జ్ చింతాడ రవికుమార్ కూడా మాజీ స్పీకర్ నివాసానికి వెళ్లి కలిశారు. ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లి పరామర్శించారు. తమ్మినేని కుమారుడుకి ఇటీవల మేజర్ సర్జరీ కావడంతో బొత్స, నియోజకవర్గ ఇంఛార్జ్, వైసీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. దాదాపు అరగంటకు పైగా తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స, పార్టీ ఇంఛార్జ్ చర్చించారు.



నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సైతం వారు చర్చించినట్లు సమాచారం. బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు తనతో భేటీ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష నేతల మధ్య కలయిక వేరే లెవల్ పొలిటికల్ సిన్మా చూపిస్తోంది. అనుకోకుండా ఎక్కడైనా కలిసినా, కలిసి చెయ్యి కలిపినా, ఆత్మీయ ఆలింగం చేసుకున్నా? నెక్స్ట్ డే వేరే లెవల్ పబ్లిసిటీ జరుగుతోంది. పార్టీ జంప్ లేదంటే పర్సనల్ బెనిఫిట్స్ కోసం కలిశారంటూ ప్రచారం హోరెత్తుతోంది. సోషల్ మీడియాలో అయితే మూడు పోస్టులు ఆరు లైకులు అన్నట్లుగా పండగ వాతావరం కనిపిస్తోంది. ఇక ట్రోలర్స్‌కు ఫుల్ మీల్స్ అన్నట్లే. ఇంకిప్పుడు నమస్తే పెడితే కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం లేటెస్ట్‌గా ట్రెండ్ అవుతోంది. యస్? మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కనిపించగానే లేచి కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. రెండ్రోజులుగా ఏపీ పాలిటిక్స్‌లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి కొండపల్లి స్పందించాల్సిన అవసరం కూడా ఏర్పడింది. అయితే అదంతా తప్పుడు ప్రచారం అంటున్నారు కొండపల్లి శ్రీనివాస్. సంస్కారంతో నమస్కారం పెట్టానంటున్నారు. కొత్త నాయకత్వాన్ని బలహీనపరిచేందుకే దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారాయన. ఇటు బొత్స సత్యనారాయణ కూడా ఇష్యూపై రియాక్టయ్యారు. కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని? కొండలపల్లి శ్రీనివాస్‌ను బలి చేస్తున్నారన్నారు. ఇక ఆ మధ్య పవన్- బొత్స పలకరింపులపైనా ఇలాంటి వ్యవహారమే నడిచింది. అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఒకరికొకరు ఎదరుపడ్డారు. ఒకరుకొకరు ఎదురెల్లి షేక్ హ్యాండ్ ఇచ్చుకుని? ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ నమస్కారం పెట్టుకుని వెళ్లిపోయారు. ఇక ఆ సీన్ బయటకొచ్చిందో లేదో? ఫుల్ ట్రెండ్ అయ్యింది. తమ్మినేనిని పరామర్శించిన అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల సర్జరీ కావడంతో తమ్మినేని నానిని చూసేందుకు వచ్చాం. దేవుడి దయవల్ల అతడు బాగున్నాడు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నా కాళ్లు మొక్కాడన్న వార్తలపై మాట్లాడను. ఆ వదంతులు ఎవరు పుట్టించారో, ఎవరైతే తేల్చుకోవాలో వారే దానిపై సమాధానం చెప్పుకుంటారు. నాకు సంబంధం లేని విషయం. అతనిపై ఎవరికి కోపం ఉందో, ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

## నూతన ఏడాది సీఎం చంద్రబాబు తొలి సంతకం

-మొదటిపేజీ తరువాయి

ఆయన ఆమోదం తెలిపారు. దీని ద్వారా 1,600 మంది పేదలకు లబ్ధి చేకూరనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ 31 వరకు సీఎంఆర్ఎఫ్ కింద రూ. 124.16 కోట్లు విడుదల చేసింది. మొత్తం 9,123 మంది లబ్ధి పొందారు.

## అమరావతి నిర్మాణ పనులకు టెండర్లు పిలిచిన ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణ పనులకు సైతం టెండర్లను పిలిచాయి. అయితే ఈ టెండర్లు వేసేందుకు తుది గడువు జనవరి 22వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. సంక్రాంతి వరకు సుమారు రూ. 31 వేల కోట్ల మేర నిర్మాణాలకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయింది. దీంతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారింది. అదే సమయంలో ఏపీ అసెంబ్లీ ఎన్నిక జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు.. టీడీపీకి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తూళ్లూరు ప్రాంతంలోని మొత్తం 29 గ్రామాలను రాజధాని ప్రాంతంగా ఎంపిక నాటి ప్రభుత్వం ఎంపిక చేసింది. దీనికి అమరావతి అని నామకరణం సైతం చేసింది. అందుకోసం రైతులను ఒప్పించి.. వారి వద్ద నుంచి భూములు తీసుకొనేందుకు నాటి చంద్రబాబు ప్రభుత్వం పెద్ద యజ్ఞమే చేసింది. రాజధాని నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదగా శంకుస్థాపన సైతం జరిగింది. ఇక ఈ రాజధాని అమరావతికి నాటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సైతం అసెంబ్లీలో మద్దతు ప్రకటించారు. మరోవైపు రాజధాని నిర్మాణ పనులు సైతం ప్రారంభమయ్యాయి. ఇంతలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. దీంతో ముఖ్యమంత్రిగా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏపీకి మూడు రాజధానులంటూ అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. అంతే రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, పాదయాత్రలు చేపట్టారు. కానీ తాను పట్టి కుందేటికి మూడే కాళ్లు అన్నట్లుగా సీఎం వైఎస్ జగన్ వ్యవహరించారు. అంతేకాదు.. మూడు రాజధానులు అని ప్రకటించిన సీఎం వైఎస్ జగన్ .. ఏ ఒక్క ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయం పేరుతో ఒక్క ఇటుక రాయి వేసి శంకుస్థాపన చేయకపోవడం గమనార్హం. ఇంతలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. ఈ ఎన్నికల్లో కూటమికి ప్రజలు పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మాణ పనులు మళ్లీ ఊపందుకొన్నాయి. మరోవైపు.. రాష్ట్ర విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ, అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసింది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలను పూర్తి చేయడం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తుంది.

## మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసులో తొలి అరెస్ట్,

**తిరుపతి :** చిన్నపాటి ప్రమాదం అనుకున్న స్థాయి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కదలాల్సి వచ్చింది. అప్పటివరకు ప్రమాదం అనుకున్న వారే ఇది ప్రమాదం కాదు కుట్ర కోణం అనేది తెరమీదకు వచ్చింది. ఆరు నెలల పాటు సాగిన విచారణ లో తొలి అరెస్ట్ నమోదైంది. ఇంకా ఎంత మంది పై చర్యలు ఉంటాయో అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. అది మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం.. రాష్ట్ర మొత్తం కూటమి ప్రభుత్వం భారీ విజయం తో సంబరాలు చేసుకుని ఎప్పుడు ఎప్పుడు తమ నాయకులు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎదురుచూస్తున్న రోజు. అదే జూలై 21వ తేదీ 2024.. సరిగ్గా అదే రోజు వేకువజామున అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని ఫైల్స్ ఉండే గదిలో మంటలు చెలరేగి భూములకు సంబంధించిన పలు రికార్డులు అగ్గి కి ఆహుతి అయ్యాయి. ఇదంతా ప్రమాదం అనుకున్నారు. అదే కోణంలో చూశారరు. ఏపీ అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆయన అందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని గ్రహించి వెంటనే రాష్ట్ర డీజీపీని, సీఐడీ చీఫ్ ను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకి పంపారు. అంతే రాష్ట్రం మొత్తం అసెంబ్లీ టూ మదనపల్లె వైపు చూసింది. పోలీస్ శాఖ లోని పలు విభాగాలు వివిధ కోణాల్లో విచారణ చేసి ఇది ప్రమాదం కాదు... కుట్ర కోణం గా భావిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రమాదం జరిగింది సోమవారం వేకువజామున. ఆదివారం కార్యాలయం సెలవు ఉంటుంది. అయిన కూడా అక్కడీపని చేసే సీనియర్ అసిస్టెంట గౌతమ్ తేజ ఆదివారం రాత్రి వరకు కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన వారం ముందు నుంచి సీసీ కెమెరాలు కూడా పని చేయలేదు. దీంతో మొత్తం 9 కేసులు నమోదు చేసిన విచారణ ప్రారంభించారు. ఆగస్టు 6న సీఐడీ అధికారులకు కేసు ను అప్పగించారు. సీఐడీ చేతికి ఫైల్స్ చేరినప్పటి నుంచి కేసు విచారణ వేగం పెంచుకుందాం. సుమారు ఆరు నెలల పాటు సాగిన విచారణ లో ఇందులో కీలకంగా ఉన్న వ్యక్తులను అనుమానితులు గా చేర్చారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో వేల ఎకరాలు వైసీపీ నాయకులు, వారి బంధువుల పేరుతో మార్చారని అధికార కూటమి పార్టీ ఆరోపణలు చేసింది. అదే నిజం అనేలా పుంగనూరు పరిధిలోని అటవీ శాఖ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల పేరు పైకి మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇలాంటి అనేక ఎకరాల విలువైన భూములను ఆక్రమించి అది బయట పడుతుందనే ఈ మదనపల్లె ఫైల్స్ ప్రమాదం జరిగిందనేది పోలీసులు కేసు నమోదు చేసిన వాటిలోని వెనుక కథ. ఈ కేసులో ప్రదానంగా ఉన్న వారిని ఇప్పుటికే పలు దఫాలు విచారణ చేశారు. కొందరి ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికారులు, స్థానిక నాయకులు, మీడియా సంస్థలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో కీలక మైన వ్యక్తి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ. ఈ కేసుకు సంబంధించి అతనిని బంగారుపాళ్యెంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి చిత్తూరు కోర్టు లో హాజరుపరిచారు. దీంతో కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి నెక్స్ ఎవరి పై చర్యలు ఉంటాయి.. ఎవరిని అరెస్టు చేయనున్నారు.. మరెంత మంది ఇందులో ఉన్నారనే విషయాలపై చర్చ నడుస్తోంది.

## ఆర్టీసీ ఎఫెక్ట్ నెలకు 200 కోట్ల భారం

**నెల్లూరు :** ఎన్నికల మేనిఫెస్టోలో మరో హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించనుంది. రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు.. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను వీలైనంత త్వరగా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని నిర్ధేశించారు. కాగా, ఇటీవలే ఈ పథకం అమలుపై ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో కన్వీనర్‌గా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే భారీగా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రోజుకు సగటున 10 లక్షల మంది వరకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పుడున్న వాటికి అదనంగా 2 వేల బస్సులతో పాటు.. 11,500 మంది సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. ఎంత రాబడి తగ్గుతుంది.?, ప్రభుత్వానికి ఎంత మేర భారమవుతుంది.?, ఏయే బస్సులకు డిమాండ్ పెరుగుతుందనే వివరాలతో ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం 44 లక్షల మంది ప్రయాణం సాగిస్తుండగా.. ఇందులో పాస్ హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేస్తారు. ఈ పథకం అమలు చేస్తే ప్రస్తుతం బస్సుల్లో 68 - 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో.. 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా



కందుల, దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి 5

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అట్టహాసంగా ఎమ్మెల్యే కందుల ఇంట నూతన సంవత్సర వేడుకలు

## ఎమ్మెల్యే కందులకు శుభాకాంక్షలు తెలిపిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు





5

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 1)
మార్కాపురం పట్టణంలోని నెహ్రూ నగర్‌లో గల మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటి వద్ద జరిగిన 2025 నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎమ్మెల్యే కందులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ జనసేన, బీజేపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు మేరకు మెజారిటీ భాగం ప్రజలు, అధికారులు పూలదండలు, బుకేలకు బదులుగా వినూత్నంగా నోట్ బుక్‌లు, పెన్నులు ఇచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే ఈ నోట్ బుక్‌లు, పెన్నులు పేద విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గం లోని మార్కాపురం టౌన్, మార్కాపురం రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నలాంటి వారిని కోల్పోయా

### రామలింగయ్య మృతి దురదృష్టకరం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 1)
పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య పొదిలి పట్టణంలోని స్వగృహంలో మంగళవారం రాత్రి గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు. బుధవారం వారి భౌతికకాయాన్ని స్వగ్రామమైన కొనకనమిట్ల మండలంలోని చినమనగుండం గ్రామంలోని స్వగృహానికి తరలించారు. వారి భౌతికకాయాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. చప్పిడి రామలింగయ్య తనకు అన్నలాంటి వారిని, సరైన సమయంలో మంచి సలహాలు వారి నుండి పొందేవాడినని, చినమనగుండం గ్రామ సర్పంచ్‌గా, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షునిగా, పొదిలి ఏఎంసి చైర్మన్‌గా ఆదర్శవంతంగా ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. గత 35 సంవత్సరాలుగా తెలుగుదేశంపార్టీకి ఎంతో కష్టపడి పని చేశారన్నారు. అటువంటి వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని వారిని ఓదార్చారు. ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, ముప్వ కాటంరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, ఏదుబాటి వెంకట నారాయణ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో

## అట్టహాసంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు

### అభిమానులు సందడితో కోలాహలంగా శిద్దా నివాసం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)
మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో తమ అభిమాన నాయకుడు శిద్దా రాఘవరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుండి అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా తరలి వచ్చారు. జ్యోతి గ్రానైట్ ఎక్స్పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఓఓ ఎమ్ శివరామ్, ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సిఓఓ ఎమ్ శివరామ్ ఆధ్వర్యంలో భారీ గజమాల ను శిద్దా రాఘవరావు దంపతులు వేసి శుభాకాంక్షలు తెలియచేసారు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శిద్దా రాఘవరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు బాపూజీ మార్కెట్ (తరువాయి 5లో...)





## ఎమ్మెల్యే కందులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 1)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వగృహంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ నిర్వహించి స్వయంగా కేక్ తినిపించారు. ఈ సందర్భంగా అనిల్ కందుల నారాయణరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# అట్టహాసంగా ఎమ్మెల్యే కందుల ఇంట

# నూతన సంవత్సర వేడుకలు




















## ఎమ్మెల్యే విజయకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఒంగోలు టౌన్ డిఎస్పి రాయపాటి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**
నూతన సంవత్సర సందర్భంగా ఒంగోలులోని మంగమూరు డొంకలోని సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టౌన్ డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, రూరల్ సీ ఐ శ్రీకాంత్, నాగులుప్పలపాడు ఎస్ఐ శ్రీకాంత్, మద్దిపాడు ఎస్ఐ శివరాం కలిసి కేక్ కట్ చేయించి బొకే అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, వాళ్లతో పాటు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లకు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా పీడీ తేళ్ల రవికుమార్, ఆఫీస్ సిబ్బంది, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 1)**
కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధితో పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నూతన సంవత్సరంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఇప్పటికే అభివృద్ధికి మారుపేరుగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేరు మారు మ్రోగుతుందని, ఆరు నెలల కాలంలో కనిగిరి ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులు, కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ప్రకాశం జిల్లాలోనే కార్పొరేట్ వైద్యశాలగా తయారు చేసిన ఘనత డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కి దక్కుతుందని బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్త జన గిరి శ్రీగిరి భక్తులతో కిటకిటలాడిన శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం

### భక్తి శ్రద్ధలతో శ్రీవారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**
ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. తెల్లవారు జామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. మంగళ స్వరూపుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వేద పండితులు భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి...కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ఆలయ ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి తదితరులు పర్యవేక్షించారు. గురువారం సాయంత్రం శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆస్థాన కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

### మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో

# అట్టహాసంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు





కాంపెక్స్ అసోసియేషన్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, సిల్వర్ మర్చంట్ అసోసియేషన్, చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, వాసవి క్లబ్, వాసవి మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు శిద్దా రాఘవరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కార్యలయ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేసి అందరికి కేక్ పంచిపెట్టారు. బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనజర్ ఉప్పుటూరి కృష్ణ,చందోలు మణికంఠ, షేక్ గౌస్ బాష గజ మాలతో శిద్దా రాఘవరావు దంపతులకు, సత్కార్యం చేశారు. శిద్దా రాఘవ రావు కార్యాలయ ఆడిటర్ అద్దంకి మురళి కృష్ణ,గూడూరు శ్రీనివాసరావు, వాసవి గ్రానైట్, సుదర్శన్ గ్రానైట్, గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది, దర్శి శిద్దా యూత్ ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు దంపతులకు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు జలదంకి కృష్ణారావు అధ్వర్యంలో అద్దంకి, పామూరు, కందుకూరు, చీరాల, ఒంగోలు, చీమకుర్తి, తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు, దొనకొండ, మార్కాపురం, కందుకూరుకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు శిద్దా రాఘవరావు దంపతులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. వాసవిక్లబ్ సభ్యులు, దర్శి, చీమకుర్తి వాసవి మహిళలు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, జూనియర్ ఛాంబర్ ప్రతినిదులు, అధికారులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్, శిద్దా పాండురంగారావు, శిద్దా పెద్దబాబు, కృష్ణ సాయి గ్రానైట్ శిద్దా హనుమంతరావు ఆపిల్ గ్రానైట్ శిద్దా సూర్య ప్రకాశ రావు, శిద్దా బాలాజీ, శిద్దా సురేష్, రంగమన్నార్, షాహుల్, చలువాది హనుమంతరావు, గుప్తాస్ వీరబాబు, అలహరి చెంచలరావు, గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు రావిపూడి లక్ష్మీ నారాయణ, సత్య గ్రానైట్ సుధాకర్, శిద్దా ప్రసాద్, శిద్దా సాయి బాబు, శిద్దా ప్రసాద్, సిఐలు, జిల్లా మైనింగ్ అధికారి, సరస్వతీ విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి, చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమలకు చెందిన ప్రముఖులు బొమ్మిశెట్టి కిరణ్, గ్రంధి శ్రీహరి, నూకల సురేంద్ర కుమార్, పబ్బిశెట్టి రవి, హనుమంత్, హంస గ్రానైట్ చంద్ర, గౌస్ బాషా, చందోలు మణికంఠ, దర్శి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోలా ఉదయ్ భాస్కర్, బొగ్గవరపు సుబ్బారావు, కరూర్ వైశ్య బ్యాంక్ సిబ్బంది, సిటీ యూనియన్ బ్యాంకు ఒంగోలుకు చెందిన వాణిజ్య వర్తక సంఘాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శిద్దా రాఘవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.శ్రీశైలం దేవస్థానం, వల్లూరు దేవస్థానం, కోటప్పకొండ దేవస్థానం వేద పండితులు, సంత పేట సాయి మందిరం నిర్వాహకులు అలహరి చెంచల రావు శిద్దా రాఘవరావు దంపతులకు, వేద ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఐద్వా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను శిద్దా రాఘవరావు ఆవిష్కరించారు. విశ్వ హిందూ పరిషత్ ఒంగోలు వారు శిద్దా రాఘవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

### సమయం మించిపోలేదు..సంయమనం పాటించండి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 1)**
కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేస్తానని సంయమనం పాటించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. బుధవారం మాచర్ల పట్టణంలో వివిఎన్ గార్డెన్స్ నందు నూతన సంవత్సర వేడుకలు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలసి జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని చేసుకోవాల్సిన పనులు చాలా ఉన్నవని ఆయన అన్నారు. గడచిన ఆరు నెలల కాలంలో సాధ్యమైనంత మేర కార్యకర్తలకు న్యాయం చేశానని ఇంకా చాలామందికి న్యాయం చేయాల్సి ఉందని అన్నారు. సమయం మించి పోలేదని ఇంకా చాలా సమయం ఉందని అవకాశాలు వచ్చిందే తడువుగా కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన ప్రతిఫలం చూపిస్తానని అధైర్య పడవద్దని కోరారు. కార్యకర్తల అంచనాలు చాలా ఉన్నవి అని వారి అంచనాలకు అనుగుణంగా అవకాశాలు రావడం లేదని అవకాశాలు వచ్చినప్పుడు తాను వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు, మాచర్ల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు శ్రీశైలం రోడ్డులో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## కందుల, దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**
మార్కాపురం, ఒంగోలు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్ధన్‌రావు కు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి బుధవారం వారిని కలిసి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**




స్థానిక అంజయ్య రోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్స్ సంస్థలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లాబాషా,ఎండీ డాక్టర్ తాహురాలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ న్యామతుల్లా గత 30 సంవత్సరాలుగా సంస్థను ఆదరిస్తున్న ఒంగోలు ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ నూతన సంవత్సరం సందర్భంగా 100 మంది పేద విద్యార్ధులకు ఉచిత జాబ్ ఓరియేంటెడ్ కంప్యూటర్ శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఈనెల 4వతే దీలోపు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు, విద్యార్థినులు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలోసమన్వయకర్త కోటేశ్వరరావు, నాగార్జున, డైరెక్టర్ అఖిల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







## సోషల్ మీడియాను వినియోగించే ముందు జాగ్రత్త వహించాలి

### నెల్లూరు జిల్లా ప్రజలకు హీరో నిఖిల్ సూచనలు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)**
సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేయడం వల్ల పలు పరిణామాలకు దారితీస్తున్నది ప్రముఖ సినీ నటులు నిఖిల్, అడవి శేషు బుధవారం తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా నెల్లూరు జిల్లా ఐ అండ్ పిఆర్ డిడి సదారావు సోషల్ మీడియా పై లఘు వీడియోను విడుదల చేశారు. ఎవరైనా అమ్మాయి చేసిన పోస్ట్ కింద బ్యాడ్ కామెంట్స్ పెట్టడం వల్ల వారి కుటుంబాలు ఇబ్బందులు పడతాయి అన్నారు. సోషల్ మీడియాను వినియోగించే ముందు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.



# ఘనంగా భక్తి శ్రద్ధలతో అల్లూరు పోలేరమ్మ జాతర



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, అల్లూరు పట్టణంలో మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా పోలేరమ్మ జాతర కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే జాతర లో అల్లూరు పోలేరమ్మ జాతర ఎంతో ముఖ్యమైన ది. ప్రతి ఆట జరుగుతున్న ఈ జాతరలో భాగంగా ఈ సంవత్సరం కూడా మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ సి పి సీనియర్ నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగుమాటి. వెంకట కృష్ణారెడ్డి, జిల్లాలోని పలువు రు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులు ముక్కులను తీర్చుకున్నారు. ఈ జాతరకు జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. ఒక్క నెల్లూరు జిల్లా నుండి కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. జాతర సందర్భంగా తప్పిట్ల మూతతోఅల్లూరి పట్టణం దద్దరిల్లింది. పట్టణమంతా విద్యుత్ దీపాలతో శోభాయమానంగా వెలుగునిచ్చింది. బుధవారం అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. ముందు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాతర కార్యక్రమం జరగటం విశేషం.



# గునుకుల కిషోర్‌కు శుభాకాంక్షల వెల్లువ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)
జనసేన పార్టీ సిటీ పర్యవేక్షకులు, జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ ని రాంజీ నగర్‌లో వారి నివాసంలో కలిసి జనసైనికులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్థి పాస్తులు పెద్దగా లేవు, అధికారం చేతుల్లో లేదు, అయినా అన్నదమ్ములు వలే ఆత్మీయత చూపుతున్న నా తమ్ముళ్లు, జనసైనికులు, మెగా సోదరులు అనుబంధం ఊపిరి ఉన్నంతవరకు మన సంకల్పం కోసం కలసి నడుద్దాం అని కాంక్షిస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా అవకాశం ఇచ్చిన జనసేన పార్టీకి సదా ఋణానుబంధం కలిగి ఉన్నానని తెలుపుతూ, పేదల జీవన ప్రమాణాల అభివృద్ధి కై సకల్పించిన మా అధినాయకులు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీ మాగుంట







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)
నూతన సంవత్సరం సందర్భంగా ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కటింగ్ చేసి అందరికీ స్వయంగా తినిపించారు. అనంతరం వారు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మాగుంటకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 1)
మార్కాపురం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి ,జనసేన మార్కాపురం ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, వెన్న హనుమారెడ్డి, మార్కాపురం సిఐ సుబ్బారావుతో పాటు ఇతర ప్రముఖులను మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎం ఎన్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్షావలి, కౌన్సిలర్ కసెట్టి నగేష్, మాజీ డి ఆర్ యుసిసి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి, షేక్ అన్వర్ హుస్సేన్, రాచమడుగు బాలకృష్ణ, కళ్ళు గురవయ్య, ఉదయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.









# వైసీపీ కార్యాలయంలో అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)
ఒంగోలులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# ఇమ్మడి కాశీనాథ్‌కు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 1)
ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు నూతన సంవత్సరం సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్‌కి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మార్కాపురం నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి , జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, ఇరువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.






















# కొండ్రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)
నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలను విజయ డెయిరీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన విజయ డెయిరీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బందికి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# జనసేన నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)
జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల ని జిల్లా కార్యాలయం, గోమతి నగర్ నందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీనివాస మహరాజ్, కమిటీ సభ్యులు ఇతర జనసేన నాయకులు, మద్దతుదారులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఏటూరి రవికుమార్ జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)
జనసేన పార్టీ సీనియర్ నాయకులు, చిరంజీవి యువత ముఖ్య నాయకులు ఏటూరి రవికుమార్ బుధవారం జన్మదిన వేడుకలు రెడ్ క్రాస్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి చేసిన గునుకుల కిషోర్ మాట్లాడుతూ పెద్దాయన ఏటూరి రవన్న వయసుకే కానీ ఉత్సాహంలో అందరికంటే పిల్లోడే. కడుపులో కుతంత్రాలు పెట్టుకొని కక్ష సాధించిందేమి లేదన్నారు. కాస్త నోరు కరుగ్గానే ఉన్నా కల్మషమేం లేదన్నారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు చిరంజీవి యువతను భుజ స్కందాల పై మోస్తూ అభిమాన భారాన్ని మోస్తున్న ఏటూరి రవన్నకి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కొట్టినా తిట్టినా చిరంజీవి యువతను వదిలే ప్రసక్తే లేదన్నారు. మంట పెట్టినా, కడుపు మంట పుట్టినా కలిసే జనసేన పార్టీకి పనిచేస్తామని తెలుపుకుంటూ చిరంజీవి యువత, జన సైనికులు అందరి తరఫున నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పెద్దాయన రవన్నని రానున్న రోజుల్లో ఉన్నత స్థితిలో చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## భారీగా హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 1)
కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం 2025 నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయం నాయకులు కార్యకర్తలు, కూటమి నేతలు అభిమానులతో జనసంద్రంగా మారింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2025 నూతన సంవత్సర వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగా పనిచేసి కందుకూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.నూతన సంవత్సర సందర్భంగా కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో మండల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పార్లమెంట్ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు










(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 1)

కనిగిరిలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఉదయం నుండి సాయంత్రం వరకు అధికారులు, అనధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి అభివృద్ధే తన ధ్యేయమన్నారు. 2026 జనవరి నాటికి కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి మార్కు మరింత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మాచవరం వద్ద గల అతిథి గృహంలో వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కూడా కనిగిరిలోని ఆయన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కొద్ది మంది నాయకులు, ప్రజాప్రతినిధులు దద్దాల, బుర్రాను కలవడం గమనార్హం. కనిగిరి వైసీపీలో మళ్ళీ కుమ్ములాటలు తప్పవన్న చర్చ కూడా జోరుగా సాగుతుంది.

## నారాయణపేటలో బైకు బోల్తా వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం పేట నారాయణపేట గ్రామ శివారు ప్రాంతంలో అదుపుతప్పి మోటార్ బైక్ బోల్తాపడిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి ఇదే జిల్లాకు చెందిన వరికుంటపాడు మండలం మన్యం ఓబులేసుగా స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు చనిపోయిన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు.

## ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 1)

గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అలాగే ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డిని కలిసి నోటు పుస్తకాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పటాన్ నాగూర్ ఖాన్, సయ్యద్ ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం పంపిణీ




(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 1)

కంభం పట్టణానికి చెందిన స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, బుధవారం సాయంత్రం మార్కాపురం మండలం కేతగుడిపి గ్రామంలో గల, కేదారేశ్వర గోశాలకు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని ఉచితంగా అందజేశారు. ముఖ పుస్తకం వేదికగా, గత రెండేళ్లుగా కంభం కేంద్రంగా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో, ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలను ట్రస్ట్ నిర్వహించిందని, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాసప్రసాద్ చెప్పారు. కేవలం ముఖ పుస్తక మిత్రుల విరాళాలతో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పలువురి ప్రశంసలను, అవార్డులను, రివార్డులను అందుకున్నామన్నారు. ఇటీవల కంభం ప్రాంతంలో రెండు సంఘటనల్లో, పోలీసులు 115కు పైగా ఆవులను కబేలాకు తరలిస్తూ పట్టు పడ్డాయని, ఈ సందర్భంగా వాటి ఆకలిని కొంతమేర తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తల్లం వెంకట రామకృష్ణారావు, ఉపాధ్యక్షులు భూపని కాశయ్య, కోశాధికారి బివి రంగయ్య, గోశాల ప్రతినిధులు కొల్లి విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో మహిళ దారుణ హత్య



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)

కావలి గాయత్రినగర్ లోని ఓ ఇంట్లో అర్పిత బిస్వాస్ (24) అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ కు చెందిన మహిళ ఏడాది క్రితం నుంచి కావలిలో క్లినిక్ నడుపుతుంది. అక్కడే పని చేసే యువకుడు హత్య చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి వివరాలు తెలుసుకున్న కావలి ఒకటవ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే విజయ కుమార్‌కి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)

మంగమూరు డొంకలోని సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దిపాడు మండలం, పెద్దకొత్తపల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్ కుమార్ కేక్ కటింగ్ నిర్వహించి, బోకే అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), పెద్దకొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కాకి శైలజ, మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య, నల్లూరి శ్రీనివాసరావు, మందపల్లి శ్రీనివాసరావు, వడ్డంపూడి శ్రీనివాసరావు మోనపాటి రామకృష్ణ, దుగ్గినేని నరసింహారావు, బేతనముడి రాము, ముప్పా రవి, మోపర్తి లాల్ బహుదూర్, గడ్డం రవి, కావూరి విజయరాజు, దాసరి అక్కయ్య, బొమ్మల చిరంజీవి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.






## తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 1)

మాచర్ల పట్టణంలోని నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మంగళవారం రాత్రి మాచర్ల పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కి సాదర స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి అన్నదాత సిరులు కురవాలని ప్రార్థన నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర కేకును కట్ చేసి సంఘ పెద్దలకు సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలూరి నరసింహారావు, ఎనుముల కేశవరెడ్డి, కొమ్మెర దుర్గారావు, జూలకంటి అక్కిరెడ్డి, పేరువాళ్ళ పుల్లారావు, మాచర్ల వాసు, సుందర్ రావు, నర్రా గురువారెడ్డి, మాచర్ల బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకుపాటి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 1)

ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో పామూరులోని ఆకుపాటి కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు, టిడిపి కార్యకర్తలకు స్థానిక ప్రజలకు ఈరోజు ఉదయం నుండి అందుబాటులో ఉండగా, పామూరు పట్టణంలోని అందరూ కలిసి ఆకుపాటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి సమక్షంలోనే ఆకుపాటి వెంకటేష్ న్యూ ఇయర్ కేకును కట్ చేసి స్వీట్లు పంచి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆకుపాటి వెంకటేష్‌ను సన్మానించారు అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## లౌక్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా దుస్తులు పంపిణీ చేసిన అంచూరి వెంకట్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 1)

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన అంచూరి వెంకట్‌రెడ్డి కుమార్తె లౌక్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్‌లో ఘనంగా పుట్టినరోజు నిర్వహించారు. పిల్లలకి చిల్డ్రన్స్ హోమ్ లో పిల్లలకి కొత్త బట్టలు తీసి వాళ్లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వాళ్ళకి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టిడిపి నాయకులు పాలపర్తి రమణయ్య, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల సర్పంచ్ మేళం శివ నారాయణ





(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జనవరి 1)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని పూలమాలతో పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆంధ్ర రాష్ట్ర టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సర్పంచ్ మేళం శివ నారాయణ, నీటి సంఘ ప్రెసిడెంట్ వేమిరెడ్డి రామిరెడ్డి, ఉప సర్పంచ్ ముకుంద రమణయ్య, టిడిపి గ్రామ నాయకులు నలగట్ల కాశీయా, చెరుకూరి బ్రహ్మయ్య, బీసీ నాయకులు వేముల ఒగలయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, మేళం కూర్మయ్య, సుబ్బారావు, జాజుల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**

నూతన సంవత్సర వేడుకలను ఒంగోలు నగరంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి ప్రకాశం జిల్లా నలుమూల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, దామచర్ల అభిమానులు, జిల్లా అధికారులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.







## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ వలీ సాహెబ్ కు ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 1)**

యర్రగొండపాలెంలో నూతన సంవత్సరం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, ప్రజాశక్తి రిపోర్టర్ షేక్ వలీ సాహెబ్ కు యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ముందుగా ఆయనకు శాలువ కప్పి, పూలదండ వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టివి 9 రిపోర్టర్ షేక్ బాజి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. కొత్తగా జర్నలిజంలోకి వచ్చిన రిపోర్టర్లు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, టివి 9 రిపోర్టర్ షేక్ బాజి, మాజీ అధ్యక్షులు, టివి 5 రిపోర్టర్ పఠాన్ రసూల్ ఖాన్, వి5 రిపోర్టర్ షేక్ రౌఫ్, అక్షర టైమ్స్ రిపోర్టర్ ఏసోబు, అఖండ భూమి రిపోర్టర్ ఆవుల ఏసుబాబు, ధైర్యం రిపోర్టర్ షేక్ నాసర్ వలితో పాటు ప్రెస్‌క్లబ్ సభ్యులు, రిపోర్టర్లు పాల్గొన్నారు.

## ఇది ప్రజల ప్రభుత్వం యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి







**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 1)**

ఇది ప్రజల ప్రభుత్వమని ప్రతి ఒక్కరికి మన ప్రభుత్వం అండగా ఉంటుందని ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు అన్నారు.. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఐదు మండలాలకు చెందిన టీడీపీ సానుభూతిపరులు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు శుభాభినందనలు తెలిపారు. మన ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు చేకూర్చడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఇటువంటి ప్రభుత్వాన్ని ఆదరిద్దామన్నారు. ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 1)**



యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన ప్రజలు వైసీపీ శ్రేణులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలకు హాజరైన కార్యకర్తలు ,అధికారులకు, నాయకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరిని కలిసి ప్రత్యక్షంగా వారికి అభినందనలను ఎమ్మెల్యే అందించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అధిక మొత్తంలో హాజరు కావడంతో కొద్దిసేపు కార్యక్రమానికి అంతరాయం కలిగింది, జనం ఒత్తిడి తగ్గడంతో మళ్ళీ కార్యక్రమం యధావిధిగా కొనసాగింది.




## వాడ వాడలా కరాటే ప్రదర్శన

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 1)**



గిద్దలురులో విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియా మెంబర్ సీనియర్ కరాటే మాస్టర్ భూత రాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు భాగంగా వాడ వాడలా కరాటే ప్రదర్శన చేశారు. అక్కడికి వచ్చిన జనాలు ఇలాంటి కార్యక్రమాలు చేయించడం చాలా సంతోషకరమన్నారు. కరాటే నేర్చుకోవటం చాలామంచిది అని అక్కడకు వచ్చిన జనాలు స్టూడెంట్స్‌ను మాస్టర్‌ను అభినందించారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 1)**



కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో 2025 నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి శు భాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, అమరావతి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి , బిట్స్ బెల్లంకొండ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, డైరెక్టర్ మద్దుల శ్రీనివాసులు, పొదిలి టీడీపీ నాయకులు కల్లూరి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ... పామూరు, సీఎస్ పురం విద్యాసంస్థలు (బెల్లంకొండ - ఆదిత్య - రత్నం కాలేజీ ల) కాలమాన ముద్రిక పట్టికను (క్యాలెండర్)ఆవిష్కరించారు..

## గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 1)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం మంగళవారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు, పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేసి అందరికీ తినిపించారు. అనంతరం ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదనంతరం ఆయన ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని స్వీకరించారు.






## షేక్ హాజీ గౌస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పట్టణ టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 1)**

టిడిపి సీనియర్ నాయకులు, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు షేక్ హాజీ గౌస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు, టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాజా రంతుల్లా ,ఆర్ ఆర్ రఫీ అస్లిం, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు, ఎంపికి శుభాకాంక్షలు తెలిపిన తాళ్ళపల్లి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావులకు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలను కలిసి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




## పారిశ్రామికవేత్త, సూర్య ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపన శరత్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**

నూతన సంవత్సర సందర్భంగా పారిశ్రామికవేత్త, సూర్య ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణకి రిపోర్టర్ నూకతోటి శరత్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం అంతా సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## హైవే పై ఘోర ప్రమాదం వ్యక్తి మృతి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 1)**

దుత్తలూరు జాతీయ రహదారిపై పెట్రోల్ బంకు సమీపంలో వేగంగా వస్తున్న కారు స్కూటర్ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. కాగా మృతి చెందిన వ్యక్తి జిల్లాలోని నర్రవాడకు చెందిన వెంగయ్యగా స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బుర్రాకు శుభాకాంక్షలు తెలిపిన హెచ్ఎండు, సీఎస్‌పురం మండల నాయకులు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 1)**

మాజీ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ప్రత్యేకంగా కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు బుధవారం మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ స్వగృహానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, సిఎస్‌పురం మండలం నాయకులు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్‌కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com